# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 24 । మే । 2024 పేజీలు: 8


## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు**

నార్కట్ పల్లి మే 23( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయనను నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఆయన వెంట ఐతరాజు యాదయ్య, వేముల సత్తయ్య గౌడ్, సిలువేరు గిరి, మాదాసు చంద్రశేఖర్, సామకొండ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# కాకరేపుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు







- ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం
- మల్లన్నపై కేటీఆర్ ఘాటు విమర్శలు
- ముందస్తు వ్యూహంతో బరిలో మల్లన్న
- బీఆర్ఎస్ అభ్యర్థికి వర్గాల బెడద

నిడమానూరు,మే 23(ప్రజాజ్యోతి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. సాధారణ ఎన్నికల్లో మాదిరిగా సాగుతున్న ప్రచారం కాకరేపుతోంది. 52మంది అభ్యర్థులు రంగంలో ఉన్న ప్రధాన పోటీ ముగ్గురు మధ్యనే ఉంటుంది. బిఆర్ఎస్ అభ్యర్థులే రెండు సార్లు గెలిచారు. కానీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తారని పరిశీలకులు అంటున్నారు. మల్లన్న బ్లాక్ మెయిలర్, జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి అంటూ కేటిఆర్ చేసిన ఘాటు విమర్శలు హీట్ పుట్టిస్తున్నాయి. గతంలో గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రుల కోసం ఏమి చేయలేదని విమర్శ ఉంది. ప్రస్తుతం ఆ పార్టీ ముఖ్య నేతల్లో అసంతృప్తి ఉందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా అత్యధిక ఓట్లు దాదాపు 1,60,000కు పైగా ఓట్లు ఉన్న వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల మద్య విభేదాలు పొడచూపాయి. ఈ పరిస్థితులు మల్లన్నకు కలిసి వచ్చే అవకాశం ఉంది.ఈనెల 27వ తేదిన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన పార్టీలయిన కాంగ్రెసన బీఆర్ఎస్ బిజేపి హోరాహోరి తలపడుతున్నాయి. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ మొత్తం 4లక్షల 60వేల ఓట్లు ఉన్నాయి. వాటిలో వరంగల్ జిల్లాలో 160000 ఓట్లు ఉన్నాయి. ఖమ్మం ఇటీవల జరిగిన అసెంబ్లీ స్థానంలో తొమ్మిదింటిలో కాంగ్రెస్ దాని మిత్రపక్షమైన సిపిఐ విజయం సాధించింది. టిఆర్ఎస్ తరుపున భద్రాచలం నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా కాంగ్రెస్ లో చేరడంతో ఖమ్మం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ, సిపిఎంతో పాటుగా మరికొన్ని కమ్యూనిస్టు, ఆమ్ ఆద్మీ పార్టీలకు చెందిన ఓటర్లు మద్దతునిస్తున్నారు. ఇదిలా ఉంటే తీన్మార్ మల్లన్న గత ఎమ్మెల్సీ ఎన్నికల్లోను స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి తనదైన రీతీలో ఓటర్లను భారీగా ప్రభావితం చేయడం ద్వారా రెండవ స్థానంలో నిలిచారు. ఆయనపై అప్పట్లో విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచిన తర్వాత పట్టభద్రుల పక్షాన ఏ రకమైన వాదనను శాసనమండలిలో వినిపించలేదని విమర్శలున్నాయి. అదే విధంగా ఎన్నికల సందర్భంలో తప్ప మిగిలిన సందర్భంలోనూ ఆయన జిల్లాలోని ప్రజలతో మమేకమైన సందర్భాలు లేవనే విమర్శలు కూడా రాజేశ్వర్ రెడ్డి పట్ల పట్టభద్రుల్లో అసంతృప్తి ఎత్తు అయితే, ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో నిలిచిన రాకేష్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల కూడా ఆ పార్టీలోని కొంతమంది ముఖ్య నాయకులకు అసంతృప్తి ఉండనే ప్రచారం జరుగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన అనేక మంది అభ్యర్థులతో పాటు బిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో ..మిగతా 2లో

## శాసనమండలి ఉపఎన్నిక కౌంటింగ్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

2



## విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి

ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి

కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలే

యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయింది

తొలి ప్రాధాన్యం ఓటు రాకేష్ రెడ్డికి వేయాలి

మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



2

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పి చందనా దీప్తి

2



## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా

**అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**




నల్గొండ, మే 23, (ప్రజా జ్యోతి): అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొ న్నారు. ఇసుక రీచ్ల నుంచి ఇసుక తెచ్చే వారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కొంత మంది దళారులు,మధ్యవర్తులు ఎక్కువ సిమ్ కార్డులు కొని ఇసుకను ఆన్లైన్లో బుక్ చేసుకుని అత్యవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ఆన్ లైన్ లో ఎవరి పేరు మీద బుక్ చేసుకుంటే అక్కడే సరఫరా చేయాలి అన్నారు. ఇసుక ట్రాక్టర్లను అనవసరంగా రోడ్ల పైన ఆపడం వల్ల అనేక ప్రమాదాల జరుగుతున్నాయని అలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయని అన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహేందర్



భువనగిరి,మే 23 (ప్రజాజ్యోతి): రోడ్లు,భవనాలు మరియు సినిమాటో గ్రఫీ శాఖ మాత్యులు,కోమటిరెడ్డి, వెంకటరెడ్డి కి యువజన రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి పూల బొకే అందజేసి జన్మదిన,శుభాకాంక్షలు తెలిపిన యువజన,కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకట్ రెడ్డి ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో, సదా వర్ధిల్లాలని అలాగే,పేద ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకరేపుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి...**

కష్టపడిన నాయకులు అనేక మంది ఉన్నప్పటికి ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపి నుంచి కొత్తగా వచ్చిన నాయకుడికి ఇవ్వడం పట్ల ఆయా నేతల్లో అసంతృప్తి ఉంది. కాకతీయ యూనివర్శిటీతో పాటు అత్యధిక ఓట్లు కలిగిన వరంగల్ జిల్లా పరిధిలోని ముఖ్య నేతలు ఆయన ప్రచారంలో

పాల్గొనకుండా దూరంగా ఉన్నారని విమర్శలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటర్ల ఎన్రోల్మెంట్ తో సహా ముందస్తు వ్యూహంతో ఎన్నికల బరిలో నిలిచారనే అభిప్రాయాలు పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. అదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మంత్రులు, శాసనసభ్యులు అందరిని మల్లన్న కలుసుకొని తనకు అండగా నిలిచే విధంగా చేసుకోగలిగారని వ్యక్తమవు తున్నాయి. అభిప్రాయాలు బిఆర్ఎస్ అభ్యర్థి పక్షాన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గట్టిగా నిలబడి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఖమ్మంలో కేటిఆర్ తీన్మార్ మల్లన్నపై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కాక పుట్టించాయి. మల్లన్న బ్లాక్మెయిలర్ అని, ఆయన జైలుకు పోయి వచ్చిన వ్యక్తి, అలాంటి వాడికి ఓటు వేయవద్దని, విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ అయిన తమ పార్టీ అభ్యర్థి రాకేష్రెడ్డికి ఓట్లు వేయాలని చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఖమ్మం జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్రావు ఆ పార్టీ ఎమ్మెల్సీ విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తీన్మార్ మల్లన్నను పోటీ నుంచి తప్పించాలని కోరుతూ ఎమ్మెల్సీ బరిలో స్వతంత్ర్య అభర్థిగా నిలబడిన ఒక వ్యక్తి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగటం కూడా చర్చనీయాంశమైంది. ఇక బీజేపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి రంగంలో నిలవడంతో ఆ పార్టీలోని కొందరు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిచ్చినప్పటికి ఈటెల రాజేందర్ వంటి నాయకులు ఆయన విజయం కోసం గట్టిగానే ప్రచారం చేస్తున్నారు. రాజేందర్ కూడా ఖమ్మం జిల్లాలో విస్తృతంగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పక్షాన జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సహా,రెవిన్యూశాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గట్టిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వరుసగా పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ వారు విసృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం ఈ నెల 25 తో ముగియనుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘోర పరాజయాన్ని చవిచూసిన గులాబీ పార్టీ తమకు సిట్టింగ్ స్థానమైన ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకునేందుకు గట్టిగా ప్రయత్నిస్తుం డగా గడిచిన రెండు పర్యాయాలు ఎమ్మెల్సీ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకోగా, ఈ సారైనా తమ పార్టీకి దక్కే విధంగా కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో పనిచేస్తోంది. ఈ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ స్థానం ప్రతిష్ఠాత్మకంగా మారడంతో సాధారణ ఎన్నికల్లో మాదిరగా పరస్పర ఆరోపణలు విమర్శలతో రెండు పార్టీలు కాక రేపుతున్నాయి. ఇక బీజేపి కూడా తమ అభ్యర్థి గెలుపు కోసం శక్తి మేరకు ప్రయత్నిస్తోంది. హోరాహోరీగా జరుగనున్న ఈ ఎన్నికల్లో అంతిమంగా ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే.

## శాసనమండలి ఉపఎన్నిక కౌంటింగ్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**



నల్గొండ, కలెక్టరేట్ ,మే 23, (ప్రజా జ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు.

గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఓట్ల లెక్కింపులో సిబ్బంది షెడ్యూలు సమయం కంటే ముందే రావాలని, సమయానికి రిపోర్ట్ చేయాలని, సెల్ ఫోన్లను తీసుకురావద్దని చెప్పారు. ప్రాథమిక లెక్కింపులో చెల్లిన ఓట్లు చెల్లని ఓట్ల వర్గీకరణలో పరిపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే పాటించే ఎలిమినేషన్ ప్రక్రియ పై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మాస్టర్ ట్రైనర్ బాలు లు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి

**ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి..**

**కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలే..**

**యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయింది..**

**తొలి ప్రాధాన్యం ఓటు రాకేష్ రెడ్డికి వేయాలి..**

**మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ మే 23 (ప్రజా జ్యోతి ) ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికలో వరంగల్ – నల్లగొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యం ఓటు నమోదు చేసి గెలిపించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు కోరారు.గురువారం దేవరకొండ పట్టణములో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ......వరంగల్- ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చీటర్ మల్లన్నను చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. మాట్లాడుతూ చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడేతత్వం ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు



వేయాలన్నారు. ఇన్నేళ్ళుగా ప్రశ్నించే గొంతుక అన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసగించే గొంతుకగా మారాడని ఎద్దేవా చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్ ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లయ్య బాగోతం ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఇంకా ఆయన మీద ఉన్న కేసుల్లో అత్యధికంగా మహిళలు పెట్టినవే అన్నారు. వాటిని ఏదో ఉద్యమాల కేసులైనట్టు గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమే అన్నారు. ఇక బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికి ప్రజల్లో మాత్రం లేనట్టే అన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనపడి తరువాత అడ్రస్ కూడా లేకుండా పోయి మళ్ళీ ఇప్పుడు వచ్చి ఆయనేదో చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలు, నెరవేర్చలేని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలే అన్నారు. ప్రస్తుతం యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలయిందని.. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం దెబ్బతిన్నదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందని అన్నారు. గతంలో దొడ్డు వడ్లు కొనాలన్న రేవంత్రెడ్డి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డు వడ్లు కాకుండా సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చేతులు ఎత్తేస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ బోగస్ మాటలు ప్రజలు ఎవరు నమ్మరాదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేయకుండా మళ్లీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ముందు మరో మోసం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేంద్రం దొడ్డు వడ్లు కొనకపోయినా అప్పటి సీఎం కేసీఆర్ రైతుల వద్ద నుంచి ప్రతి గింజనూ(తడిసిన ధాన్యం) కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచారని గుర్తుచేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అయిపోవడంతో ఇచ్చిన హామీలను మరిచి దాటవేస్తున్నారని విమర్శించారు. కేవలం 20 శాతం మేరకు సాగు అయ్యే సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చి దొడ్డు వడ్లకు ఇవ్వమని అనడం అంటే తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసినట్లేనని వారు ఆరోపించారు. రెండు నెలల నుంచి కళ్లాలలో ధాన్యం ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అబద్ధపు, మోస పూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఓడ మల్లన్న%ా% ఎన్నికలు అయినంక బోడ మల్లన్న అన్నట్టుగా సీఎం రేవంత్రెడ్డి వ్యవహారం ఉందని వారు ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మండలాల అద్యక్షులు టీవీఎన్ రెడ్డి, రమావత్ దస్రు నాయక్, దొంతము చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, లోకసని తిరుపతయ్య, రాజినేని వెంకటేశ్వర్ రావు,తదితరులు ఉన్నారు.

# బీజెపిని గెలిపించడానికే బారాస పోటీలో...!

**మల్లన్నను ఎదుర్కోలేకే యూట్యూబ్ చానల్లో కేటీఆర్ అసత్య ఆరోపణలు**
**నిరుద్యోగుల పట్ల నిలబడి పోరాడే ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న**
**ఆదివాసి రాష్ట్ర చైర్మన్,సాగర్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ బెల్లయ్య నాయక్**

హాలియా,మే23(ప్రజా జ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీజెపి అభ్యర్థిని గెలిపించడానికే బారాస పోటీలో నిలబడిందని ఆదివాసి రాష్ట్ర చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు.హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.మల్లన్నను స్వతహాగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ బీజెపి రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ అయి బీజెపి అభ్యర్థిని గెలిపించడానికి కేటీఆర్ తిరుగుతున్నాడని బెల్లయ్య నాయక్ విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో మల్లన్న పై అనేక కేసులు నమోదు చేసి చిత్రహింసలకు గురి చేసి జైలుకు పంపిన నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన పోరాట యోధుడు తీన్మార్ మల్లన్న అని పొగిడారు.గత ఎన్నికలలో గెలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరుద్యోగుల పట్ల ఏనాడైనా శాసనమండలిలో మాట్లాడారా అని నిలదీశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి కి భూ కబ్జాలు చేయడం, దోచుకోవడమే తప్ప మరొక విషయంపై సోయి ఉండదని విమర్శించారు.గత ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏ పార్టీ,ఎవరి మద్దతు లేకుండా పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓటమి మెట్టు నుంచి విజయం వైపు పయనించాడని తెలియజేశారు. పల్లారాజేశ్వర్ రెడ్డి మొదటి రెండవ ప్రాధాన్యత కాకుండా మూడవ ప్రాధాన్యతతో గెలిచి నిరుద్యోగులను నట్టేట ముంచాడని ఆరోపించారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడే ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని పొగిడారు.ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలని ఆయన అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్,పీసీసీ డెలిగేట్ కర్ణాటీ లింగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి ఆంజనేయులు,త్రిపురారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్,నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజ్ యాదవ్,కృష్ణా నాయక్, కొట్యా నాయక్,ముని నాయక్, పాండు నాయక్,సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## రేపో మాపో ఇప్పుడున్నదంతా మారిపోతుంది

నాంపల్లి, మే,23(ప్రజాజ్యోతి): రేపో మాపో రేపో మాపో ఇప్పుడున్నదంతా మారిపోతుంది.చుట్టూ ఉన్నవారందరూ మారిపోతారు. మాయమవుతారు

కాలంపై ముళ్ళు పుడతాయి. మనుషుల మధ్య గోడలు మొలుస్తాయి. పగలు చీకటవుతుంది.

ఒంటరైపోయి చీకటే జీవితమవుతుంది. గడిచిపోయినదంతా గాయమవుతుంది. మిగిలిపోయినదంతా భారమవుతుంది.

నిద్ర కష్టంగా దిగురిస్తుంది. నవ్వు బలహీనంగా పలకరిస్తుంది. మనసు నుండి వెళ్లిపోయినవారి గుర్తులు మరకలుగా కనిపిస్తాయి. ఒడిపోతానని తెలిసి కూడా,ఆ మరకల్ని చెరపడానికి ప్రయత్నిస్తాను.

నలుగురి పక్కన నేను - పువ్వులు పూయని మొక్కలా ఉంటాను. జేబులు మళ్ళీ మళ్ళీ తడుముకుంటాను. జీవితం గురించి ఏం రాయాలో అంతుపట్టదు. మనసు ఇరుకవుతుంది..

✍ రజినీకాంత్

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

చౌటుప్పల్ మే 23 ( ప్రజా జ్యోతి ) మండలం లోని పంతంగి గ్రామంలో బుద్ధ ఎడ్యుకేషన్ సోషల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి 65 పక్కన ఉన్న బుద్ధ విగ్రహానికి పలువురు బుద్ధ ఎడ్యుకేషన్ సోషల్ ట్రస్ట్ సభ్యులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.గౌతమ బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమం లో చిట్యాల రాజు, వేముల శేఖర్, బోయ మల్లేష్ , ఉదరి వెంకటేష్ మహాజన్, మల్లికార్జున్, గిరి , భాస్కర్, కాకి సుందర్, శ్రీనివాస్, బోయ లింగస్వామి, శ్రీనివాస్, బుద్ధ ఎడ్యుకేషనల్ సోషల్ ట్రస్ట్ సభ్యులు.. బోయ సుధాకర్ - సునీత, నేరేడి మహేష్, బందర్ వెంకటేష్ - గీత , బోయ రాజన్, బోయ కుమార్, బర్రె మహేష్, నర్సింగ్, నన్ని,వెంకటేష్, అనిల్ ,బోయ నగేష్,నాగరాజ్, పృథ్వి రాజు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ నిజాయితీని శంకించే అర్హత ఎవరికి లేదు



కోదాడ టౌన్ 23 (ప్రజా జ్యోతి): నిజాయితీకి నిలువెత్తు రూపమైన భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిజాయితీని శంకించే హర్హత రాష్ట్రంలో ఏ ప్రతిపక్ష నాయకుడు లేదని తెలంగాణ ఉద్యమ కారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యురాలు రాజ్యలక్ష్మీతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు . మరోసారి ఉత్తంకుమార్ రెడ్డి పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా విమర్శించారు . గత 30 ఏళ్లుగా ఉత్తమ్ దపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. రెండు నియోజకవర్గాల ప్రజలే తమ బిడ్డలుగా భావిస్తూ నిజాయితీగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో ఆదర్శమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

## ఖబర్దార్ మహేశ్వర్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే వై ఉండి పిచ్చోళ్ళ మాట్లాడటం సబబు కాదు మహేశ్వర్ రెడ్డి:వికలాంగుల రాష్ట్ర నాయకులు షేక్ రఫీ**



కోదాడ టౌన్ మే 23 (ప్రజా జ్యోతి): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బిజెపి ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి లేకుంటే వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో బిజెపికి తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వికలాంగుల విభాగ రాష్ట్ర నాయకులు షేక్ రఫీ అన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి పై రాజకీయ లబ్ధి కోసం, రాష్ట్రంలో సోషల్ మీడియాలో హైలెట్ కావాలని బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఉత్తమ్ పై ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఉత్తమ్ ఆరుసార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా,రెండుసార్లు మంత్రిగా, టిపిసిసి అధ్యక్షుడిగా పనిచేసిన ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం మహేశ్వరి రెడ్డి మీకు సబబు కాదు అని అన్నారు. నువ్వు ఎక్కడో ఉండి మాట్లాడటం సబబు కాదు కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలకు వచ్చి అభివృద్ధిని చూసి అప్పుడు మాట్లాడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే రాబోయే రోజులలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.



## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

యాదాద్రి (వలిగొండ) మే 23(ప్రజాజ్యోతి న్యూస్): నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని వెలువర్తిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజా సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై అవగాహన కలిగిన నాయకుడు మల్లన్న మాత్రమే అని, ప్రైవేట్ ఉద్యోగులు, పట్ట భద్రులు అందరూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి సత్తమ్మ యాదగిరి, చీలుగూరి సత్తి రెడ్డి, కాసుల నవీన్, ఉక్కుర్తి స్వామీ, పిట్టల గణేష్,బూడిద భిక్షపతి, బూడిద కిషన్,బైరు సైదులు,చెవ్వ నాగరాజు,రాజు, ఎడవెల్లి నర్సింహ్మా, బూడిద ఈదయ,ఉక్కూర్తి చంద్రయ్య, కల్లూరి చెంద్ర య్య, మారబోయిన అంజయ్య,గంగాదరి చెంద్రయ్య, పరకాల ముత్యాలు, కల్లూరి విక్రమ్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు సబ్సిడీపై పంపకానికి సిద్ధం



నాంపల్లి,మే 23(ప్రజా జ్యోతి):మండల పరిధిలో గల సమస్త రైతులకు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపకానికి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నాంపల్లి,ఆగ్రో రైతు సేవ కేంద్రం నాంపల్లి నందు సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.జీలుగ 30 కేజీ ల బ్యాగ్ రూ.1116 కలవు.కావలసిన వారు భూమి పాస్ బుక్ జీరాక్స్,ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం రైతు వేదిక నాంపల్లిలో సంప్రదించాలని, ఈ అవకాశం రైతులు సద్వినియోగపరుచుకోవాలన్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రఫీయొద్దీన్ ఘోరి

భువనగిరి,మే 23ప్రజాజ్యోతి: ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫి మంత్రి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భాంగా మినిస్టర్ క్వార్టర్స్ లో,కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి వారికి శు భాకాంక్షలు,తెలిపిన టీపీసీసి మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ ఘోరి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా,వర్ధిల్లి,నిండు నూరేళ్లు జీవించాలని ఇటువంటి పుట్టినరోజు, వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు అలాగే పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు





## మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు అల్పాహారం పంపిణీ

నల్లగొండ. మే 23. (ప్రజా జ్యోతి): రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి లయన్స్ క్లబ్ నల్గొండ ఎలైట్ ద్వారా పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వీర బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఆసుపత్రిలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా రోగులకు పంపిణీ చేస్తున్న అల్పాహారం నేటికీ 690 రోజులు చేరుకుందని కోఆర్డి నేటర్ కోడేసతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. రీజియన్ చైర్ పర్సన్ గట్టుపల్లి అశోక్ రెడ్డి మలయాల మల్లయ్య, గడ్డం మనోజ్ కుమార్, వజ్జ రమేష్ ఉప్పల రవి కుమార్, నరేష్ రెడ్డి, శ్రీను, అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి పట్టణంలోని వివిధ సైన్స్ క్లబ్ల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్‌కు శుక్రవారం చివరి రోజు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 23(ప్రజాజ్యోతి):వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజు విధులు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఉద్యోగులు కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్ వెంకట్రావు,ఆదనపు కలెక్టర్ సిహేచ్ ప్రియాంకతో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ తేది :22-5-2024 నుండి తేది 23:5:2024 వరకు రెండు రోజులలో 182 మంది పోలింగ్ రోజు విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ని వినియోగించుకున్నారని తేది :24-5-2024 చివరి రోజు కాబట్టి ఉదయం :8:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కలెక్టరేట్ లోని ఓటర్ పేసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ పట్టభద్రుల ఓటు హక్కుని వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఈ సందర్బంగా తెలిపారు.

## వీధి లైట్స్ వేయించిన గ్రామ పంచాయతీ

నాంపల్లి, మే,23(ప్రజాజ్యోతి): మండలంలోని ఎస్సీ కాలనీ 8వార్డులో గత కొన్ని రోజులుగా వీధి లైట్స్ రాక వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు నాంపల్లి పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన కార్యదర్శి వెంకటేష్ గురువారం 8వ వార్డులో వీధిలైట్లు సిబ్బంది సహాయంతో స్తంభాలకు లైట్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదేపాక రాజు,తాజా మాజీ వార్డు సభ్యులు వేలాద్రి, స్థానికులు సైదులు,రాజు, రాములు తదితరులు ఉన్నారు.

# నిధుల లేమితో గ్రామ పంచాయితీ

**గ్రాంట్ విడుదల చేయని ప్రభుత్వాలు**
**22 నెలులుగా రాష్ట్రం, 5 నెలలుగా కేంద్రం**
**అగమ్య గోచరంగా పంచాయతీల నిర్వహణ**
**వేసవిలో మరింత ప్రభావం చూపుతున్న నిధుల లేమి**




నిడమనూరు,మే23(ప్రజాజ్యోతి):అభివృద్ధి నిధులు విడుదల కాకపోవడంతో నేడు గ్రామపంచాయతీల పరిస్థితి దుర్భరంగా మారింది పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు చిన్న పనులకు సైతం పైకం లేక ప్రభుత్వ నిధుల కోసం నిరీక్షిస్తున్న తీరు ప్రభుత్వ మారితే ప్రజల జీవితాలు బాగుపడతాయని తమ ఊర్లు అభివృద్ధి చెందుతాయని ఆశించి భంగపడటం సగటు మనిషికి షరా మామూలు అయింది. గత ముడిపడి ప్రభుత్వం పనిచేయలేదనే వ్యతిరేకతతో ప్రజలు మరొక పార్టీకి అధికారాన్ని కట్టబెడితే ఈ ప్రభుత్వము కూడా అదే దారిలో నడుస్తుండటం గమనార్హం గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి ప్రతినెల నిధులను కేటాయిస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులను గ్రామాలకు విడుదల చేస్తాయి. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా నిధుల విడుదల ప్రారంభించింది. మొదట్లో బాగానే ఉన్నా సుమారు గత 22 నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతోపాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతో పాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సైతం సుమారు ఐదు నెలలుగా పంచాయతీలకు జమ కావడం లేదు. గత 22 నెలలో కేవలం ఒక నెల మాత్రమే పంచాయతీల ఖాతాలకు రాష్ట్ర ప్రభత్వం జనాభా ప్రాతిపదికన నగదును జమ చేసింది. ఇలా నిధుల లేమితో పంచాయతీల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. గ్రామాలలో ఏ చిన్న పని చేయాలన్నా డబ్బుతోనే ఉంటుంది. ఐదు నెలల నుంచి పంచాయతీలో పనిచేసే మల్టీపర్పస్ సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వకుండానే పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తూ పనులు చేపిస్తున్నారు. ఒకవైపు ఉన్నతాధికారుల ఆదేశాలు, మరొకవైపు స్థానిక గ్రామ ప్రజలు, రాజకీయ ప్రతినిధుల నుంచి ఒత్తిళ్లతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యదర్శులు మానసిక వేదనకు గురవుతున్నారు. ఏ నిధుల లేమితో పనులు చేయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా పంచాయతీ సిబ్బందిని పనిచేయించడం కత్తి మీద సాములా తయారైంది. ఒక నెల గ్రామపంచాయతీలో నెలవారీ నిధులతో సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈ ఎం ఐలు, వాటి నిర్వహణ, ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ బిల్లులు లాంటి ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు సమారు 22 నెలల నుంచి జమ కాకపోయినా కేంద్రం నిధుల రాకవడంతో ఇప్పటివరకు పంచాయతీలు కాలం గడుపుకుంటూ వచ్చాయి. సుమారు గత ఐదు నెలల నుంచి కేంద్రం నిధులు సైతం జమ కాకపోవడంతో పంచాయితీలలో ట్రాక్టర్ ఈ ఎం ఐ లు కట్టలేక, పంచాయితీ సిబ్బందికి జీతాలు ఆ చెలించలేని పరిస్థితి నెలకొంది. చిన్న పంచాయతీలకు నిధులలేమి సమస్య పెద్దగా ద్రా ఇబ్బంది పెట్టకపోయినా పెద్ద పంచాయతీలు మాత్రం నిధులు లేమి బారీనపడి నిధులో రామచంద్ర అంటూ... ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా పంచాయతీల నిధులు మాత్రం విడుదల చేయలేదు. పంచాయతీ కార్యదర్శుల జీతాలు గత ప్రభుత్వం ఆలస్యంగా వేయడంతో సదరు ఉద్యోగులు గత ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడింది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలను ఒకటి నుంచి 5వ తేదీలోపే జమ చేస్తున్నా ఆ జీతాలు మొత్తం పంచాయతీలో పనిచేసేందుకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని పంచాయతీ కార్యదర్శులు అంతర్ మథనం చెందుతున్నారు ప్రస్తుత వేసవికాలం కావడంతో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ఆదేశాలు జరీ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గ్రామాలలో తలెత్తే చిన్న చిన్న పైపులైను లీకేజీలను సైతం మరమత్తులు చేయించలేని విధంగా ఆర్థిక పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో ఏం చేయాలో దిక్కుతోచని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేస్తే ఆటంకాలు తలెత్తకుండా ఉంటాయి.



## సమాజానికి పట్టిన చీడపురుగు నయా నయీమా....!

**ప్రశ్నించే గొంతుక రాకేశ్ రెడ్డి నా**

కోదాడ టౌన్ మే 23 ( ప్రజా జ్యోతి): ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రులు అవగతం చేసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ రాకేష్ కుమార్ స్పష్టం చేశారు బుధవారం కోదాడ టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్యే మల్ల య్యయాదవ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు... బెదిరించి డబ్బులు వసూలు చేయడం. ఆడవాళ్ళ ఫోటోలు మార్చడం. అవమానించటం.. రాజకీయ నాయకులను పరుష పదజాలంతో వ్యాఖ్యానించటం తదితర అభియోగాలపై 56 క్రిమినల్ కేసులను పునికి పుచ్చుకున్న నయా నయీమ్కు తగిన బుద్ధి చెప్పిఉన్నత విద్యావంతుడు. మేధావి తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల శాస్త్రీయ అవగాహన ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు... రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను తిట్టిన తిట్టు తిట్టకుండా దుర్భాషలాడిన తీన్మార్ కు టికెట్ ఎలా ఖరారు చేశారో వారికే తెలియాలని అవహేళన చేశారు.. కోమటిరెడ్డి అన్నదమ్ములతోపాటు ఉత్తమ కుమార్ రెడ్డిని తీన్మార్ మల్లన్న ఏ స్థాయిలో విమర్శించిన విషయం మనందరికీ తెలిసిందే అన్నారు అటువంటి సమాజ చీడ పురుగుకు టికెట్ ఖరారు చేసి సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని విమర్శించారు.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోనికాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు కాకముందే అన్ని వర్గాల ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నారోకళ్లారా చూస్తున్నామన్నారు ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థి గెలిస్తేనే అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అందుకే విద్యార్థి నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల ▯



## జూన్ రెండవ తేదీన బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కొండ మల్లేపల్లి మే 23 ప్రజా జ్యోతి: ఈనెల జూన్ రెండవ తేదీ ఆదివారం ఉదయం 5.45 నిమిషాలకు మొదలు ఉదయం 9:45 వరకు కొండ మల్లేపల్లి గ్రామంలో ప్రతిష్టింపబడిన నాభిశిల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమములు జరుగుతాయని బొడ్రాయి ఉత్సవ కమిటీ కొండమల్లేపల్లి వారు తెలిపారు. తదుపరి ఉదయం 10:00 నుండి గ్రామ దేవతల పూజలు, బోనాలు గ్రామస్తులచే జరుగుతాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్రాయి నాభిశిలా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలను భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలా లక్ష్మయ్య, కుంభం శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, గణపతి అయ్యగారు, పసునూరి యుగెందర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి , రంగారెడ్డి, ధనుంజయ, అందుగుల ముత్యాలు, బూడిద మల్లేష్, పొగాకు నరేందర్, వస్కుల కాశయ్య, కర్నాటి శ్రీను లక్ష్మీనారాయణ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

**తెలంగాణ ప్రజలు మళ్ళీ కేసీఆర్ ను కోరుకుంటున్నారు**

**తెలంగాణ వికాస్ సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు**



పెన్ పహాడ్ ప్రతినిధి మే 23(ప్రజా జ్యోతి): నలగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు నేటికీ కూడా కేసీఆర్ ను కోరుకుంటున్నారని, పల్లెల్లో ప్రగతి కేసీఆర్ తోనే సాధ్యపడిందని తెలిపారు. ఐదు నెలలు గడిచిన నేటి వరకు నాలుగు వెల పింఛన్లు రెండు లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గడచిన పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ వెంట ఉండి కోట్లు సంపాదించి తిరిగి నేడు కొంతమంది స్వార్థపరులు పార్టీలు మారడం వారి విజ్ఞతకే వదిలి పెడుతున్నామని అన్నారు. విజ్ఞానవంతుడు స్నేహశీలి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గడచిన పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ రైతుబంధు, రైతు బీమా కెసిఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి పింఛన్లు, ఎన్నో అభివృద్ధి పనులు, పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించవలసిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతు

**జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము**



మిర్యాలగూడ, మే 23, ( ప్రజా జ్యోతి ): నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి. ప్రశ్నించే గొంతు, ప్రజా ఉద్యమ నాయకుడు. తీన్మార్ మల్లన్నకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్– పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో స్థానికంగా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన గాడిలో పడుతున్న సందర్భంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కూడా ప్రజా సంక్షేమం,అభివృద్ధిలో పాల్పంచుకునేటందుకు రాష్ట్రపార్టీ సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.విద్యావంతులైన ప్రతి ఒక్కరు ఆలోచించి నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్. ఎండి.జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు. చెన్నబోయిన నరసమ్మ, పరంగి శాంతి కుమారి, యువజన సంఘం జిల్లా నాయకులు. ఎండి.అజీజ్, విద్యార్థి సంఘం నాయకులు. ప్రవీణ్ కుమార్, ఎండి.నసీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులలో సిజేరియన్ సెక్షన్ కాన్పులు తగ్గించాలి

**నిబంధనలకు విరుద్ధంగా కాన్పులు చేసిన ఆసుపత్రులపై కఠిన చర్యలు.**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 23 (ప్రజాజ్యోతి):సూర్యాపేటజిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా సిజేరియన్ సెక్షన్ కాన్పులు నిర్వహిస్తున్నారని,ఉల్లంఘించిన ఆసుపత్రుల అనుమతులు రద్దు చేయబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించినారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సిజేరియన్ సెక్షన్ ఆడిట్ కమిటీ సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ఇప్పటినుండి ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహించిన సిజేరియన్ సెక్షన్ కాన్పులపై ఆడిట్ జరుగుతుందని,నిబంధనలకు విరుద్ధంగా కడుపుకోత ఆపరేషన్లు నిర్వహించిన ఆసుపత్రుల నుండి వివరణ కోరుతామని,వీలైతే ఆసుపత్రుల యొక్క అనుమతి రద్దు చేస్తామని తెలిపారు.మొదటి కాన్పు కొరకు వచ్చిన ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ కాన్పు అయ్యేటట్లు చూడాలని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు సూచించినారు. సాధారణ కాన్పు వలన గర్భిణీ స్త్రీలకు ఎంతో లాభం ఉంటుందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావనీ, తదుపరి కాన్పులకుకూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపినారు.సిజేరియన్ సెక్షన్ కాన్పుల వల్ల గర్భిణీ స్త్రీ కి ఆరోగ్య వ సమస్యలతో పాటు ఆర్థికంగా నష్టపోతారని,వారి ఆరోగ్యమే ముఖ్యమని తల్లి పిల్లలు క్షేమంగా ఉండాలని కోరి కాన్పులు చేయాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించిన సిజేరియన్ సెక్షన్ కాన్పుల ప్రతి కేసు షీటును ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రొఫెసర్లు డాక్టర్ అమిత కుమారి,డాక్టర్ దమయంతి క్షుణ్ణంగా పరిశీలించి తమ యొక్కఆడిట్ అభిప్రాయాలను తెలియజేసారు.వారిఆడిట్ అభిప్రాయాల మేరకు ఆసుపత్రుల నుండి వివరణ కోరి తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమీక్షలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జై శ్యామసుందర్ పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

యాదాద్రి(వలిగొండ)మే 23(ప్రజాజ్యోతి న్యూస్) : రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. బురువారం మండలంలోని ప్రొద్దటూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ మండల కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ రైతులు రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ చేసి కొనుగోళ్ల సక్రమంగా నిర్వహించక పడిగాపులు కాస్తున్నారని అన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు లారీల కొరత, గన్నీబ్యాగుల కొరత సాకుతో కొనుగోళ్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైతులు అకాల వర్షం వాళ్ళ ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిసె నర్సమ్మ, నరేష్, కాల్కూరి రాములు, శేఖర్, యాదగిరి, సురేష్, జంగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ

**గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 23(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులలో భాగంగా గురువారం లింగాలలో బత్తిని అంజయ్య ఫారం పండ్లో జరుగుచున్న ఉపాధి పనులను సూర్యాపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు లోకల్ బాడీస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో హాజరు నమోదు తనిఖీ చేశారు. మస్టర్లను పరిశీలించి,కూలీలతో కూలి వేతనాలు వస్తున్నాయా. కూలి వేతనాలు ఇచ్చే విషయంలో కూలీలను ఎటువంటి ఇబ్బందులకు గురికావద్దని ఎప్పటికప్పుడు వారి వేతనాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనివద్ద ఉపాధి కూలీల సౌకర్యాలను పరిశీలించారు. గ్రామ వీధులలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జన్నరాల వెంకటేశ్వరరావు, యంపివో నరేష్, ఏపీవో రవి, ఈసీ మహేష్, టిఎ ఏకస్వామి, వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల పాల్గొన్నారు.



# జాతరలు ఆధ్యాత్మిక వైభవానికిచిహ్నాలు -ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల లో ఘనంగా ముత్యాలమ్మ జాతర**



మిర్యాలగూడ, మే 23, ( ప్రజా జ్యోతి ): ఆధ్యాత్మిక చింతనకు, ఐకమత్యానికి జాతరలు చిహ్నాలుగా ఉంటాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి హాజరై పాల్గొన్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే జాతరను కులమతాలకతీతంగా గ్రామస్తులు వేడుకగా నిర్వహిస్తారు. వారం రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా గురువారం సిరి మాను ఊరేగింపును పుర వీధుల వెంట నిర్వహించారు. కోరిన కోరికలు ఈడేర్చే ముత్యాలమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. సిరిమాను వెంట పురవీధులలో పాల్గొన్నారు. భక్తులకు ఉల్లాసం కలిగించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

సూర్యాపేట కలెక్టరేట్,మే 23(ప్రజాజ్యోతి):జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు తేది:3-6-2024 నుండి 13-6-2024 వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు నిర్వహించడం జరుగుతాయని,జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని హుజూర్నగర్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి 254 మంది విద్యార్థులు హాజరు అవుతారని,సూర్యాపేట లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పరీక్ష కేంద్రానికి 217 మంది విద్యార్థులు హాజరు అవుతారని,పరీక్ష కేంద్రాల లోపలికి సిబ్బంది కి,విద్యార్థులకి,చీఫ్ సూపరిటేండెంట్ కూడా సెల్ ఫోన్ ప్రవేశం లేదని డి ఇ ఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు:**

**ఎస్.ఐ.జి. అజయ్ కుమార్:**

నడిగూడెం, మే 23, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల కేంద్రంలో గల కొల్లు లక్ష్మీ నర్సమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ జి. అజయ్ కుమార్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల తాసిల్దార్ ఆదేశాల మేరకు తేదీ 24.05.2024 నుండి 31.05.2024 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నందున కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుంచి 5:30 నిమిషాల వరకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని అన్ని జిరాక్స్ షాపులు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షా సమయం వరకు మూసివేయాలని తెలిపారు.



# రాజకీయ లబ్ధి కోసమే ఉత్తంపై ఆరోపణలు

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

**మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి:**

నడిగూడెం, మే 23, ప్రజా జ్యోతి : నీటిపారుదల మరియు పౌర శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి పై బిజెపి ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మరియు మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి ఏకధాటిగా ఖండించారు, వారు మాట్లాడుతూ నీతి నిజాయితీకి క్రమశిక్షణకు మారుపేరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, ఒ గొప్ప వ్యక్తిని నిజాయితీగా క్రమశిక్షణ తో కూడిన మచ్చలేని నాయకుని పై రాజకీయ ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలవాలనుకోవడం మహేశ్వర్ రెడ్డి కి తగదని, ఇటువంటి ఆరోపణలు ప్రజాగ్రహానికి గురి చేస్తాయని హెచ్చరించారు. ఇటువంటి ఆరోపణలు వెనక్కి తీసుకొని ఉత్తంకుమార్ రెడ్డి గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఉత్తంకుమార్ రెడ్డి గారికి వస్తున్న ఆదరణ చూసి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయన్నారు.





# నల్లగొండ పట్టణాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తాం

**రెస్టారెంట్, ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో**

**మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**




నల్లగొండ, మే 23(ప్రజా జ్యోతి): రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తామని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ రోడ్డు వివేకానంద బొమ్మ దగ్గర నూతనంగా ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన పరమేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్ ను ,క్రిస్టల్ మినీ బ్యాంకెట్ హాల్లోఆయన నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ పట్టణ అభివృద్ధి చెందాలంటే వ్యాపార అభివృద్ధి జరగాలన్నారు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తామన్నారు. నల్లగొండలో కార్పొరేట్ స్థాయిలో రెస్టారెంట్ ను బాంకెట్ హాల్ నిర్మించడం అభినందనీయమన్నారు. కష్టమర్ల ఆధారా భిమానాలు పొందడానికి యాజమాన్య రుచి శుచి శుభ్రత తో పాటు సరసమైన ధరలకు పదార్థాలను అందించాలన్నారు. రెస్టారెంట్ యజమాని నిజాంపట్నం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణ ప్రజల సౌకర్యార్థం రెస్టారెంట్ ను బ్యాంకెట్ హాల్ ఏర్పాటు చేశామని ప్రారంభోత్సవం సందర్భంగా కష్టమర్లకు వివిధ రకాల రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**ఎస్ఐకె సత్యనారాయణ గౌడ్**





తిరుమలగిరి మే 23 (ప్రజా జ్యోతి) : సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ మండలం పరిధిలోని కోక్య నాయక్ తండ గ్రామంలో పోలీసు కలబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మహిళల విద్యార్థుల రక్షణ చట్టాలు విద్యా విధానాలు అధిగమించడం సోషల్ మీడియా ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై మరియు విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి లక్ష్యం కోసం కృషి చేయాలని అలాగే నకిలీ విత్తనాలపై అవగాహన మరియు నాటుసారా గురించి పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐకె సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం పటిష్టంగా పనిచేస్తున్నామని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలి చట్టాలను చేతిలోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీసువారికి తెలియపరచాలి ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవలసి సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతర కరమైన పోస్టులు పెట్టరాదు సైబర్ మోసగాల వలలో పడి మోసాలకు గురికావద్దు వ్యక్తిగత వివరాలు బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపవద్దు ఇతరులు ఆశ చూపితే వాటికి అహర్షిత్తులు కావద్దు యువత చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను ఆగం చేసుకోకూడదని మెసేజ్లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కలబందం వారు సంస్కృతిక జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ హేమచంద్ర పిల్లని కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య గోపి కృష్ణ చారి గురులింగం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రసాయనాలు నింపుతుండగా.. అస్వస్థతకు గురై వ్యక్తి మృతి





చౌటుప్పల్ మే 23 ( ప్రజా జ్యోతి ) పరిశ్రమలో రియాక్టర్ లో రసాయనాలు నింపుతుండ అస్వస్థతకు గురై ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్ర అస్వస్థకు గురైనారు.ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం రెవెన్యూ పరిధిలో గల ఎస్వీ ల్యాబ్ లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రకాశం ఎన్టీఆర్ జిల్లా కు చెందిన కే. నాగరాజు( 35) సంవత్సరాలు, గత నాలుగు యేళ్లుగా ఎస్వి ల్యాబ్ లో ప్రొడక్షన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా రాత్రి 8 గంటలకు రియాక్టర్ లో రసాయనాలు నింపుతుండగా నాగరాజు,లింగస్వామి ఇరువురు తీవ్ర అస్వస్థతకు గురైనారు. నాగరాజు స్పృహ కోల్పోయి కింద పడిపోయారు.విషయం తెలుసుకున్న తోటి కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందారు.లింగస్వామి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, బంధువులు కంపెనీ ముందు ధర్నా చెప్పటారు. యాజమాన్యం స్పందించి రూ.75 లక్షల నష్టపరిహారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి మే 23 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మందుల బాను కిరణ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో ఎందరో విద్యార్థుల బలిదానాన్ని చూసి తట్టుకోలేక తన మంత్రి పదవిని సైతం వదులుకొని ఆమరణ నిరాహార దీక్ష చేసిన మంత్రి వెంకట్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు



# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

మునగాల మే 23 (ప్రజా జ్యోతి): నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుటేయట్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి వేయాలని మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో కలకోవ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు,మే 27న జరగనున్న పోలింగ్ లో పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ కు మద్దతుగా నిలవాలని కోరారు. మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ప్రచారం నిర్వహించి, పట్టభద్రులను కలిసి తమ యొక్క ఓటును తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఈ సందర్భంగా కోరారు, ప్రచారాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పనస శంకర్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ విధానాలపై తీన్మార్ మల్లన్న అలుపెరుగని పోరాటం చేశారన్నారు. కేసీఆర్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకూ పోరాటం ఆపలేదన్నారు. కేసీఆర్ నియంతపోకడలను నిర్భయంగా ప్రశ్నించినందుకు తీన్మార్ మల్లన్నను అనేక ఇబ్బందులకు



గురిచేశారని అయినా వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు.ఆయనకుటుంబ సభ్యులని,భార్య బిడ్డలని కూడా హింసించారనిఅన్నారు. నిరుద్యోగులని ముప్పు తిప్పలు పెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో క్యూ న్యూస్ ద్వారా తీన్మార్ మల్లన్న ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు.ఈఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు. తనగళాన్నే ఆయుధంగాచేసుకొని నిరుద్యోగుల మేలు కోసం మల్లన్న పాటుపడతారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన, పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ కల్పన అంశాల్లో పట్టభద్రులకు ఎల్లవేళలా అండగా నిలుస్తారని తెలిపారు. మే 27న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని, తీన్మార్ మల్లన్నను భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోడ్డుప్రమాదానికి గురైన పాతకోట్ల నాగరాజుని పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామశాఖఆధ్వర్యంలో 5000/ రూపాయలు ఆర్థికసాయం అందజేశారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పాతకోట్ల బాలయ్య, పనస సింహాద్రి,కుదుముల వీరయ్య,మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస చిన్న శ్రీను, పులి రాంబాబు, సిద్దుల వీరయ్య, బొడ్డుపల్లి శ్రీను, పనస తిరపయ్య, కుదుముల రాంబాబు, మునగలేటి నాగేష్, సోమపంగు రాములు, పనస సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



మునగాల మే 23 (ప్రజాజ్యోతి): 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓరుగంటి రవి మాట్లాడుతూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానున్నదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా చూడటమే మా లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల జానకి రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్ , మీసేవ శర్మ, యూసుఫ్ పాషా, బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ని గజమాలతో సన్మానించిన మన్నెం రంజిత్ యువసేన

పెద్దవూర మే 23 (ప్రజాజ్యోతి)మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టబద్రుల ఎం ఎల్ సి ఎన్నికల సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈటల రాజేందర్ ని గజమాలతో సత్కరించిన మన్నెం రంజిత్ యువసేన సభ్యులు ఈ కార్యక్రమంలో మన్నెం రంజిత్ యువసేన సభ్యులు కుంటిగొర్ల రాజశేఖర్, కడియం సైదులు, సతీష్ గౌడ్, ముద్ద నవీన్, తేల్కలపల్లి శ్రీను, మెండె అనిల్, వట్టికోటి శ్రవణ్, గంగుల దశరథ, పెద్దబోయిన రాజు, మన్నెం లింగయ్య, పల్లెబోయిన రవిందర్, సుధాకర్, అనిల్, ఈరబోయిన రమేష్, పరమేష్, నరేష్, పండు, మురళి, యాదగిరి, నాగరాజు, మహేందర్, శంకర్, అంజి, లింగస్వామి, ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మల్లన్న గెలుపు కోసం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ, మే 23, ( ప్రజా జ్యోతి ): నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం గురువారం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్ లిస్ట్ ప్రకారం పట్టబద్రుల ఓట్లు కలిగిన ఇళ్ల వద్దకు చేరుకొని తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి



మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలు,ఆగస్టు నాటికి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ, అందజేయటం కాంగ్రెస్ కే సాధ్యమన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం సామాన్యుల నటి విరిచి కార్పోరేటర్లకు పేద ప్రజల సొమ్ము దోచిపెడుతుందని అన్నారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై తన మీడియా ద్వారా పోరాటం చేసిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నదే కావాలని అన్నారు. అత్యధిక మెజారిటీతోఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గాలి విజయ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,అనిపిరెడ్డి భరత్ రెడ్డి,మద్దిరాల అనిల్,చింతలచెరువు నవీన్,యార్ల భరత్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి

మఠంపల్లి మే 23 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్యాంకులు ఎమ్మార్వో ఆఫీస్ లలోని పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారికి ఒకటో నెంబరు సీరియల్ లోని వారి యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా



శ్రీలత రెడ్డి పట్టభద్రుల ఓటర్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి వరుణ్ రెడ్డి, హుజూర్నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంబాల నరేష్, బిజెపి మఠంపల్లి మండల అధ్యక్షుడు ఎల్లయ్య, బిజెపి జిల్లా నాయకుడు బాలు నాయక్, బూత్ కన్వీనర్లు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ

నడిగూడెం, మే 23 ,ప్రజా జ్యోతి: మండల కేంద్రమైన నడిగూడెంలో 486,487 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్టీవో సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టబద్దుల ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు హాజరయ్యే ఎన్నికల సిబ్బందికి వసతి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూతులో ఓటర్ల కోసం త్రాగునీరు, వైద్యం, అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఓటర్లకు నీడ కల్పించేటట్లు టెంట్ వెయ్యాలని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి కృష్ణయ్య మృతి

కొండమల్లేపల్లి మే 23 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆకారపు కృష్ణయ్య 46 మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి దేవరకొండ రోడ్డులో ఎమ్మార్వో కార్యాలయం ముందు కృష్ణయ్య స్కూటీపై వెళ్తుండ గా ప్రమాదం చోటు చేసుకుంది .తీవ్రంగా గాయపడడంతో కృష్ణయ్య మరో వ్యక్తి వెంకటయ్య లను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో దేవరకొండ నుంచి హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. కృష్ణయను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని



పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కృష్ణయ్య కు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కృష్ణయ్య మరణ వార్త కొల్ ముంతల్ పహాడ్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కృష్ణయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. కుటుంబ సభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

నడిగూడెం, మే 23, ప్రజా జ్యోతి: విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి చెందినట్లు నారాయణపురం గ్రామానికి చెందిన దేవరం వీరారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన దేవరం వీరారెడ్డి చెందిన రెండు పాడి గేదెలు గ్రామ వెలుపల కరెంటు తీగలకు తగిలి కరెంటు షాక్ తో గేదెలు మృతి చెందాయని వాటిలో సుమారు లక్ష ఇరవై వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.



# రోడ్డు భవనాల సినిమాల ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

రామన్నపేట మే 23 ప్రజా జ్యోతి: నకరికల్ నియోజకవర్గం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు జన్మదిన సందర్భంగా రామన్నపేట సుభాస్ సెంటర్లోహౌకేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసిహౌ ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీపీ పూస బాలమణి నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్,హౌ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ ,బత్తుల కృష్ణయ్య, మహమ్మద్ నాసర్ ,ఆకవరపు



మధుబాబు, జిల్ల వెంకటేశం, మహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం, మోటి రమేష్, కొత్తపెల్లి ,అబ్రహం, కుమార్ అయ్యాడపు ,నర్సిరెడ్డి, మొహమ్మద్ మహబూబ్ అలీ, గురుకుశివ ,సాల్వేర్ ప్రవీణ్ , గొలుసుల ప్రసాద్, కుమ్ము శేఖర్, బట్టె సంతోష్ ,మహేశ్వరం అశోక్ ,నోముల విష్ణు, ఇనాయతుల బేక్ ,కుమార్ కేశవదాస్ ,ఉదయ్, ఎండి అజార్, మోటే మహేష్ ,చొల్లేటి పాండురంగ చారి ,సైదాచారి, కందుల మని,బోళ్ళ సైదులు ,గాదే సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

నడిగూడెం ,మే 23 ,ప్రజా జ్యోతి: స్థానిక శాసనసభ్యులు నలమాల ఉత్తం పద్మమతి రెడ్డి గారి ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) గారి కి గెలుపు నిమిత్తం చాకిరాల గ్రామంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థుల ఓటును అభ్యర్థిస్తున్న ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పట్టబద్ధులైన యువత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొనుట ద్వారా ఓ ప్రశ్నించే గొంతుకు శాసనమండలికి పంపించిన వ్యక్తులుగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూక పొంగు వెంకటేశ్వర్లు, రెడ్డి సైదులు, మిట్టగంపుల మోషే ,సందీప్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

కోదాడ టౌన్ మే 23 (ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని బాలాజీ నగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణం శుక్రవారం బాలాజీ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పిసిఓఎం రాగ్యా నాయక్ హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కైలా స్వామి నాయక్, కమిటీ సభ్యులు బానోతు సైదులు, బర్మావత్ వెంకటేశ్వర్లు, ఎస్ శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి నందకిషోర్ , ఎస్ఎస్ రావు, రాంబాబు, ఫని, వినయ్, సైదులు, పుల్లారావు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

రామన్నపేట మే 23 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రాడ్యుయేట్లను ఓట్లు అభ్యర్థించడం జరిగింది. రాకేష్ రెడ్డి ఉన్నత చదువులు చదివి ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చి అనతి కాలంలోనే ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరుగుతుంది కావున రాకేష్ రెడ్డికి పట్టుభద్రులందరూ మీయొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మనవి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి నాయకులు కోళ్ల స్వామి ఆవుల నరేందర్ దాసి రెడ్డి శ్రవణ్ రెడ్డి కోనూరు మహేష్ అప్పం గణేష్ బంగారపు బాలకృష్ణ కోనూరు మధు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగసభలు సమావేశాలు ప్రచారాలు నిర్వహించడం నిషేధం

**కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ ,కలెక్టరేట్ మే 23, (ప్రజా జ్యోతి): వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ ముగిసే సమయానికి (27.5.2024 ,సాయంత్రం 4 గంటలు) 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేదమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రులు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు.

వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికలకు ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి ఉపఎన్నిక సందర్భంగా పోలింగ్ ముగిసే సమయమైన 27వ తేదీ సాయంత్రం 4 గంటల ఆధారంగా చేసుకుని 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారం చేయవద్దని ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు .అందువల్ల ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీలు ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి వారి ప్రచారాన్ని ముగించాలని ఆమె కోరారు .ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, ఎన్నికలకు సంబంధించిన విషయాలను టీవీలు ఇతర మాధ్యమాలలో ప్రదర్శించకూడదని, అలాగే ప్రజలకు ఎన్నికలకు సంబంధించిన విషయాలు తెలియజేయడం ,ఓటర్లను ఆకర్షించడం వంటివి చేయరాదని తెలిపారు . ఒకవేళ ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులవుతారని శిక్ష వెల్లడించారు. అందువల్ల శాసనమండలి ఉప ఎన్నికలు పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు 1951 ప్రజాప్రతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్ ను తు .చ తప్పకుండా పాటించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని, ఈ విషయాన్ని వారి కార్యకర్తలకు, రాజకీయ నాయకులకు ర్యాలీలను తీసే వారికి అందరికీ సమాచారం ఇవ్వాలని కోరారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఇతర ప్రాంతాల వారు నియోజక వర్గంలోఉండకుండా, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ వంటివి తనిఖీ చేసి బయట నుండి వచ్చిన వారిని పంపించివేయాలని ,అలాగే లాడ్జిలు, గెస్ట్ హౌస్ లు అన్నింటిని పరిశీలించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గం, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టు లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట మే 23 ప్రజా జ్యోతి: రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో వారి స్వగృహంలోహౌజన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోదాసు. శిరీష పృథ్వీరాజ్.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి



తిరుమలగిరి మే 23 (ప్రజా జ్యోతి) :ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న ను ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో యువత ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సోషల్ మీడియా ఇన్చార్జ్ కందుకూరు లక్ష్మయ్య కోరారు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మిర్యాలగూడ, మే 23, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ సమీపంలోని గణేష్ నగర్ వద్ద గురువారం గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్సై కే. నరేష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గణేష్ నగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గం లో కొండలు వెల్డింగ్ షాప్ సమీపంలోని కల్వర్ట్ వద్ద సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వయసుగల యువకుడు మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా,మృతుడుతెల్ల పాయింట్, లైట్ బ్లూ కలర్ చొక్కా ధరించి ఉన్నాడని, మృతుడి జేబులో శ్రీనివాస్ నగర్ నుండి మిర్యాలగూడ కు వచ్చినట్లుగా ఆర్టీసీ బస్ టికెట్ లభించినట్లు తెలిపారు. సమీపంలో విచారించగా సుతారీ మేస్త్రి తన్నీరు నరసింహారావు వద్ద రెండు రోజులుగా పనిచేస్తున్నాడని, గురువారం ఉదయం కూడా మద్యం మత్తులో పనికిరావటంతో, నరసింహారావు పనికి పనిలోకి తీసుకునేందుకు నిరాకరించ డంతో గణేష్ నగర్ పరిసరాల్లో తిరుగుతూ కల్వర్టు వద్ద నిద్రకు ఉపక్రమించాడని తెలిపారు. తీవ్రమైన ఎండ వేడి, ఆహారం, నీరు అందక నిద్రలోనే ప్రాణాలు కోల్పోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నట్లు తెలిపా రు. ఆచూకీ గుర్తింపు కోసం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి మార్చురిలో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు సమాచారం అందజేయవలసిందిగా కోరారు. వార్డ్ కౌన్సిలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## చెరువు శిఖరం కబ్జా చేస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



కోదాడ టౌన్ మే 23 ( ప్రజా జ్యోతి): చెరువు శిఖం భూముల ను కబ్జా చేస్తే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి హెచ్చరించారు. గురువారం కొంతమంది కోదాడ పెద్ద చెరువు శిఖం భూములలో చెరువులో ఉన్న మట్టిని చెరువు శకం భూములలో పోసిన సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. 145 సర్వే నెంబర్ లో 742 ఎకరాలు విస్తీర్ణం చెరువు ఉండాలి. ప్రస్తుతం 450 ఎకరాలు మాత్రమే ఉన్నది. ఈ విధంగా చెరువు శిఖం భూములలో మట్టి పోసుకుంటూ పోతే చెరువు ఇంకా ఏమీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఉన్న మట్టిని చెరువుకు కట్ట పోస్తామని తెలిపారు. మాజీ సర్పంచ్ సత్తిబాబు హయాంలో చెరువు అలుగు ను అడుగు తగ్గించడం వలన 600 ఎకరాలకు పైగా ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 413 ఎకరాలకు చేరిందని తెలిపారు. ఈ విధంగా శిఖం భూములు కబ్జా చేస్తే అలుగును ఒక అడుగు పెంచుతామని తెలిపారు.